
నవభూమి
వరంగల్
అనుబంధం
18 మార్చి ,2025 మంగళవారం పేజీలు:5
www.epaper.navabhoomi.in



## నవభూమి పత్రిక వరుస

# కథనాలపై స్పందన



### ◆ జీరో మద్యం నిందితుల అరెస్ట్

**మహాముత్తారం మార్చి17 నవభూమి:** తేది: 11.03.2025 నాడు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ కాటారం పరిధిలోని మహాముత్తారం మండలంలోని కనుకునూరు, సింగంపల్లి, నర్సింగాపూర్, మహాముత్తారం గ్రామాలలో సుంకం చెల్లించని మద్యం అమ్ముతున్నారనే సమాచారంతో పై గ్రామాలలో ఎక్సైజ్ డిపార్ట్మెంట్ అధికారులు దాడులు చేయడం జరిగింది. ఈ దాడులలో కనుకునూరు. గ్రామ నివాసి అయినా ఎ1). బొచ్చు అనసూర్య భర్త అశోక్ అనే మహిళా ఇంటిలో సోదాలు నిర్వహించగా కొన్ని సుంకం చెల్లించని మద్యం మరియు అక్రమ మద్యంను స్వాధీనం చేసుకుని, తదుపరి ఆ మహిళను అదుపులోకి తీసుకొని విచారించగ సింగంపల్లి గ్రామంలో ఎ2). శ్రీరామ్ పేమ్ కుమార్ మరియు నర్సింగాపూర్ గామంలోని ఎ3). గాదె సారయ్య అనే వ్యక్తులు తనకు సరఫరా చేస్తున్నారని తెలిపింది. తదుపరి ఆ మహిళా సమాచారం మేరకు సింగంపల్లి గామంలో శ్రీరామ్ ప్రేమ్ కుమార్ అనే వ్యక్తి ఇంటిలో సోదలు చేయగా అందులో కొన్ని అక్రమ మద్యం సీసాలు లభించగా స్వాధీనం చేసుకొని అతనిని అదుపులోకి తీసుకొని విచారించగా అతను నర్సింగాపూర్ గామ నివాసి అయినా ఏ4). సంధి సుధాకర్ మరియు మహాముత్తారం గ్రామ నివాసి అయినా ఏ5). మారగోని బాపు తనకు మద్యం ను సరఫరా చేస్తున్నారని తెలిపాడు. అనంతరం గాదె సారయ్య, సంధి సుధాకర్ మరియు మారగొని బాపు ను అదుపులోకి తీసుకొని విచారించగా వారు ఏ6). ఎండి మహబూబ్ పాషా తండ్రి మదార్, 45 సం", ముస్లిం, గ్రామం, మహాముత్తారం అనే వ్యక్తి తనకి ఈ సుంకం చెల్లించని మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన మధ్యాన్ని సరఫరా చేస్తున్నారని తెలిపాడు. తదుపరి మహాముత్తారం గ్రామ నివాసి అయినా మహమ్మద్ పాషా కోసం వెతగగా అతను పరారిలో ఉన్నారు. ఈ దాడులలో స్వాదినపరుచుకున్న సుంకం చెల్లించని మద్యం 9.375 లీటర్ల మద్యం మరియు 26.96 లీటర్ల అక్రమ మద్యం మరియు 22.1 లీటర్ల బీర్ సీజ్ చేయడం జరిగింది. ఈ కేసులో మొత్తం ఆరుగురు నిందితులు నేరానికి పాల్పడగా ఐదుగురిని అరెస్టు చేయడం జరిగింది. ఆరవ నిందితుడైన ఎండి, మహబూబ్ పాషాను అరెస్ట్ కు ప్రయత్నాలు కొనసాగుతున్నాయని కేసు తదుపరి విచారణలో ఉన్నదని ఎక్సైజ్ డిపార్ట్మెంట్ అధికారులు తెలియజేశారు.

## పరీక్షలకు విద్యార్థులు ప్రిపేర్తో

# ఆందోళనకు గురి కావద్దు



## దేశానికే ఆదర్శం

# రాజీవ్‌యువ వికాసం పతకం

### ◆ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మురుకుట్ల నరేందర్



**మంగపేట, మార్చి 17(నవభూమి ):**రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన రాజీవ్ యువ వికాసం పథకం దేశానికే ఆదర్శం అని నరేందర్ అన్నారు.ఈ సందర్భంగ మండల యూత్ కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ రాష్ట్రములో రాజీవ్ యువ వికాసం పతకం ద్వారా లక్షలాది మంది నిరుద్యోగులకు ఒకే విడతలో 6,000 కోట్లతో ఈ పథకాన్ని తీసుకురావడం యావత్ తెలంగాణ నిరుద్యోగ యువతకి శుభకరణమని అన్నారు.అధినాయకుడు రాహుల్ గాంధీ జూడయాత్రలో భాగంగా యువకుల కోసం ఖచ్చితమైన నిర్ణయాలు తీసుకుంటామని ఆనాడు చెప్పి ఇచ్చిన మాట ప్రకారం నేడు ఈ ప్రజా ప్రభుత్వంలో నెరవేర్చడం సంతోషకరమని అన్నారు కాంగ్రెస్ మాటిస్తే తప్పదు అని నిరూపించారని కొనియాడారు ఈ పథకం ద్వారా నిరుద్యోగ యువత ఆర్థిక స్వాలంబనతో ఆర్థిక పరిపుష్టు సాధించి వారు ఎదుగుదలకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువత అత్యధిక సంఖ్యలో పాల్గొని సద్వినయోగ పరచుకోవాలని వారు కోరారు.కార్యక్రమంలో మండల గౌరవ అధ్యక్షులు భాను చందర్,ప్రధాన కార్యదర్శి బాడీశ ఆదినారయన,ఎడ్ల నరేష్,బాసరికరి నాగార్జున,బిల్పాటి నరేష్,కబ్బాక లక్ష్మణ్,మల్యాల నరేష్,మూగల చంటి,గద్దల మురళి, బోడ సతీష్,మూతిలకంఠి రాజు,మెడిద సతీష్,దుర్గం శివ ప్రసాద్,బందు రాము తదితరులు పాల్గొన్నారు.

# పరీక్షా సామాగ్రి పంపిణీ



## రాష్ట్రస్థాయి అథ్లెటిక్ పోటీలకు పాలకుర్తి విద్యార్థుల ఎంపిక

### ప్రధానోపాధ్యాయురాలు పాయం శోభారాణి





**పాలకుర్తి నవభూమి మార్చి 17** జిల్లాలోని పాలకుర్తి మండలానికి చెందిన ఉన్నత పాఠశాల విద్యార్థులు ఈ నెల13న జనగాంలోని ధర్మకంచ మినీ స్టేడియంలో జరిగిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో 100 మీటర్స్ రన్నింగ్ విభాగంలో గుంజె శ్రీవల్లి, 400 మీటర్స్ రన్నింగ్ విభాగంలో లకావత్ నిఖిల్ పాల్గొని,ఈ నెల 23న హైదరాబాదులో జరిగే రాష్ట్రస్థాయి అథ్లెటిక్ పోటీలకు ఎంపికయ్యారని పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ మామిండ్ల సోమ్మల్లు తెలిపారు. అథ్లెటిక్స్ పోటీల్లో గెలిచిన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పాయం శోభారాణి, ఇన్చార్జి ఉపాధ్యాయులు ఓరుగంటి రమేష్, గుగులోతు బలరాం, అశోక్ కుమార్, మరియా, జత్పత, రవి, నరసింహమూర్తి, మాలతి, గ్రామస్తులు మరియు తల్లిదండ్రులు అభినందించారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ జడ్పీటీసీ పుస్కూరి

### పాలకుర్తి మాజీ జడ్పీటీసీ పుస్కూరి శ్రీనివాసరావు



**పాలకుర్తి నవభూమి మార్చి 17** జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని నర్సింగాపురం తండా బీఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు సుధాకర్ దివ్య వివాహపు విందు కార్యక్రమానికి పాలకుర్తి మాజీ జడ్పీటీసీ పుస్కూరి శ్రీనివాసరావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు భానోత్ మహేందర్ నాయక్,బీఆర్ఎస్ పార్టీ మండల యువజన నాయకులు లకావత్ వెంకట్ నాయక్,లకావత్ సురేష్ నాయక్,లకావత్ నాగరాజు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నేతల అరెస్ట్.. జనగామ జిల్లాలో హై టెన్షన్

**జనగామ నవభూమి :** జనగామ జిల్లాలోని స్టేషన్ ఘన్‌పూర్‌లో ఇవాళ(ఆదివారం) సీఎం రేవంత్‌రెడ్డి పర్యటించనున్నారు. జనగామ జిల్లాలో పలు అభివృద్ధి పనుల్లో సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొంటారు. రేవంత్ పర్యటన నేపథ్యంలో అరెస్ట్‌ల పర్వం కొనసాగుతోంది. బీఆర్ఎస్ నేతలను ముందస్తుగా పోలీసులు అరెస్ట్ చేస్తున్నారు. సీఎం రేవంత్ పర్యటనను అడ్డుకుంటామని బీఆర్ఎస్ నేతలు ఇప్పటికే ప్రకటించారు.దీంతో బీఆర్ఎస్ శ్రేణులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేస్తున్నారు. సీఎం రేవంత్ టూర్‌లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు చర్యలు చేపట్టారు. స్టేషన్ ఘన్‌పూర్ మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్యను హౌస్ అరెస్ట్ చేశారు. ఘన్‌పూర్‌లోని రాజయ్య ఇంటి దగ్గర పోలీసులు మోహరించారు. బీఆర్ఎస్ నేతలను పోలీసులు అరెస్ట్ చేస్తుండటంతో జనగామ జిల్లాలో హై టెన్షన్ వాతావరణం నెలకొంది.

## ప్రజావాణి దరఖాస్తులను

# పరిశీలించి పరిష్కరించాలి

### జిల్లా అదనపుకలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో







**మహబూబాబాద్ టౌన్ మార్చి 17, నవభూమి:** ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి, వాటిని త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టొప్పో సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో (రెవెన్యూ) అదనపు కలెక్టర్ కె. వీరబ్రహ్మచారితో కలిసి ఆయన ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా లెనిన్ వత్సల్ టొప్పో మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా వివిధ సమస్యల పరిష్కారం కోసం నిర్వహించిన ఈ కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులను అధికారులు సమీక్షించి, తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో సంబంధిత విభాగాలతో సమన్వయం చేసుకుని దరఖాస్తుదారులకు సరైన దిశానిర్దేశం చేస్తూ సమస్యలను పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ పట్టణానికి చెందిన జర్పుల జ్యోతి లక్ష్మి తన దరఖాస్తులో, తాను వివాహితనని, ఇద్దరు పిల్లలు తనపై ఆధారపడి ఉన్నారని, వికలాంగురాలినని, ఆసరా పెన్షన్ మాత్రమే తనకు ఆధారమని, అయినప్పటికీ ఆ పెన్షన్ సరిపోక ఇబ్బందులు పడుతున్నానని తెలిపారు. బ్రతుకుదెరువు కోసం, ఆర్థిక ఇబ్బందుల నుంచి గట్టెక్కేందుకు ఏదైనా ఉపాధి కల్పించాలని కోరారు. అలాగే, మహబూబాబాద్ పట్టణంలోని 4వ వార్డు గాంధీపురానికి చెందిన గందమల్ల నర్సయ్య, గుమ్మానూరు శివారులోని 287 సర్వే నంబర్‌లో తనకు చెందిన 3 ఎకరాల 6 గుంటల భూమిలో 2 ఎకరాల 6 గుంటల భూమిని మున్సిపల్ అధికారులు అక్రమంగా నర్సరీ, గుంతల తవ్వకాల కోసం ఉపయోగిస్తున్నారని ఆరోపించారు. తనకు న్యాయం చేసి భూమిని తిరిగి ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు. ఇదే విధంగా, మహబూబాబాద్ పట్టణంలోని పలు ప్రైవేటు విద్యాసంస్థల్లో బెస్ట్ అవైలబుల్ స్కీం ద్వారా ప్రవేశం పొందిన విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రభుత్వం నుంచి బిల్లులు రాకపోవడంతో తమ పిల్లలను ఇంటికి పంపించారని, ఈ సమస్యను పరిష్కరించి న్యాయం చేయాలని కోరారు. దంతాలపల్లి మండల కేంద్రానికి చెందిన సోమారపు లింగయ్య, దంతాలపల్లి–సూర్యపేట ప్రధాన రహదారిలో మద్యం షాపు ఉండటం వల్ల సమీప నివాస ప్రాంత ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్నాయని, ఆ షాపును తరలించి న్యాయం చేయాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు సంబంధించి మొత్తం 69 దరఖాస్తులు స్వీకరించినట్లు అధికారులు తెలిపారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో జెడ్పి సీఈఓ పురుషోత్తం, డీఆర్డీఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, డిసిఓ వెంకటేశ్వర్లు, సిపిఓ సుబ్బారావు, ఎడి సర్వే ల్యాండ్ నరసింహమూర్తి, జిల్లా సివిల్ సప్లై అధికారి ప్రేమ్ కుమార్, హార్టికల్చర్ అధికారి మరియన్న, గ్రౌండ్ వాటర్ డిడి సురేష్, వెల్ఫేర్ అధికారి ధనమ్మ, మత్స్య శాఖాధికారి వీరన్న, మైనార్టీ వెల్ఫేర్ అధికారి శ్రీనివాస్, జిల్లా అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్ మదన్ మోహన్, వివిధ మండలాల డిప్యూటీ తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులను పరిశీలించి పరిష్కరించాలి: జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టొప్పో మహబూబాబాద్ టౌన్ మార్చి 17, నవభూమి: ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి, వాటిని త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టొప్పో సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో (రెవెన్యూ) అదనపు కలెక్టర్ కె. వీరబ్రహ్మచారితో కలిసి ఆయన ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా లెనిన్ వత్సల్ టొప్పో మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా వివిధ సమస్యల పరిష్కారం కోసం నిర్వహించిన ఈ కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులను అధికారులు సమీక్షించి, తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో సంబంధిత విభాగాలతో సమన్వయం చేసుకుని దరఖాస్తుదారులకు సరైన దిశానిర్దేశం చేస్తూ సమస్యలను పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ పట్టణానికి చెందిన జర్పుల జ్యోతి లక్ష్మి తన దరఖాస్తులో, తాను వివాహితనని, ఇద్దరు పిల్లలు తనపై ఆధారపడి ఉన్నారని, వికలాంగురాలినని, ఆసరా పెన్షన్ మాత్రమే తనకు ఆధారమని, అయినప్పటికీ ఆ పెన్షన్ సరిపోక ఇబ్బందులు పడుతున్నానని తెలిపారు. బ్రతుకుదెరువు కోసం, ఆర్థిక ఇబ్బందుల నుంచి గట్టెక్కేందుకు ఏదైనా ఉపాధి కల్పించాలని కోరారు. అలాగే, మహబూబాబాద్ పట్టణంలోని 4వ వార్డు గాంధీపురానికి చెందిన గందమల్ల నర్సయ్య, గుమ్మానూరు శివారులోని 287 సర్వే నంబర్‌లో తనకు చెందిన 3 ఎకరాల 6 గుంటల భూమిలో 2 ఎకరాల 6 గుంటల భూమిని మున్సిపల్ అధికారులు అక్రమంగా నర్సరీ, గుంతల తవ్వకాల కోసం ఉపయోగిస్తున్నారని ఆరోపించారు. తనకు న్యాయం చేసి భూమిని తిరిగి ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు. ఇదే విధంగా, మహబూబాబాద్ పట్టణంలోని పలు ప్రైవేటు విద్యాసంస్థల్లో బెస్ట్ అవైలబుల్ స్కీం ద్వారా ప్రవేశం పొందిన విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రభుత్వం నుంచి బిల్లులు రాకపోవడంతో తమ పిల్లలను ఇంటికి పంపించారని, ఈ సమస్యను పరిష్కరించి న్యాయం చేయాలని కోరారు. దంతాలపల్లి మండల కేంద్రానికి చెందిన సోమారపు లింగయ్య, దంతాలపల్లి–సూర్యపేట ప్రధాన రహదారిలో మద్యం షాపు ఉండటం వల్ల సమీప నివాస ప్రాంత ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్నాయని, ఆ షాపును తరలించి న్యాయం చేయాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు సంబంధించి మొత్తం 69 దరఖాస్తులు స్వీకరించినట్లు అధికారులు తెలిపారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో జెడ్పి సీఈఓ పురుషోత్తం, డీఆర్డీఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, డిసిఓ వెంకటేశ్వర్లు, సిపిఓ సుబ్బారావు, ఎడి సర్వే ల్యాండ్ నరసింహమూర్తి, జిల్లా సివిల్ సప్లై అధికారి ప్రేమ్ కుమార్, హార్టికల్చర్ అధికారి మరియన్న, గ్రౌండ్ వాటర్ డిడి సురేష్, వెల్ఫేర్ అధికారి ధనమ్మ, మత్స్య శాఖాధికారి వీరన్న, మైనార్టీ వెల్ఫేర్ అధికారి శ్రీనివాస్, జిల్లా అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్ మదన్ మోహన్, వివిధ మండలాల డిప్యూటీ తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## మండల రెవిన్యూ కార్యాలయంలో ప్రజావాణి

**కాటారం,మార్చి 17 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలోని మండల రెవిన్యూ కార్యాలయంలో సోమవారం రోజున ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ప్రజావాణిలో మొత్తం ఏడు దరఖాస్తులు వచ్చినట్లు తహసీల్దార్ నాగరాజు తెలిపారు. ఏడు దరఖాస్తు లలో నాలుగు దరఖాస్తు లు రెవిన్యూ డిపార్ట్మెంట్ కు సంబంధించినవి కాగా,రెండు దరఖాస్తులు ఇరిగేషన్ డిపార్ట్ మెంట్, ఒక దరఖాస్తు పంచాయతీ రాజ్ డిపార్ట్మెంట్ కు సంబంధించినవి వచ్చినట్లు అధికారులు తెలిపారు. దరఖాస్తులు స్వీకరించిన అధికారులు సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని బాధితుల కు తెలియజేసారు. కాటారం తహసీల్దార్ నాగరాజు,ఎంపిడిఓ అడ్డూరి బాబు,మండల పంచాయతీ అధికారి వీరస్వామి,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్. మౌనిక,ఇంకా పలు శాఖల అధికారులు ఈ ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్నారు.



## పదవ తరగతి విద్యార్థులకు ప్యాడ్స్ పంపిణీ



**మంగపేట, మార్చి 17(నవభూమి):**పీఎం శ్రీ రాజుపేట ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు బానోతు బాలాజీ అధ్యక్షతన,పదవ తరగతి విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు అనంతుల రవి గుప్త పరీక్షకు సంబంధించిన స్టేషనరీ ఉచితంగా పంపిణీ చేశారు.ఇందులో భాగంగా పాఠశాల విద్యార్థులకు కర్రీ రామ్మోహన్ అభ్యర్థన మేరకు రవి గుప్త 55 మంది విద్యార్థులకు గాను ఎగ్జామినేషన్ ప్యాడ్స్, పెన్ను, స్టేషనరీస్ వస్తువులను పంపిణీ చేశారు. అదేవిధంగా వీరు జడ్.పి.హెచ్.ఎస్ మంగపేట, జడ్పీహెచ్ఎస్ మల్లూరు, పాఠశాలలకు కూడా పంపిణీ చేశారు. అదేవిధంగా తిమ్మంపేట గ్రామానికి అనంతుల రవి గుప్త మంచి దాన గుణం తోటి గత ఐదు సంవత్సరాలు దగ్గర నుండి విద్యార్థిని, విద్యార్థులకు వీటిని పంపిణీ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులుశ్రీ బానోతు బాలాజీ మాట్లాడుతూ, సమాజంలో ఇటువంటి దానగునము ఉన్న సోషల్ వర్కర్ కి పాఠశాల నుండి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాలలో ఉపాధ్యాయ బృందం: దాట్ల పద్మ,చీపు రామారావు, గుండారపు శ్రీనివాస్, కొత్తపల్లి పోశన్న, బరిగల రాజయ్య, వి.రాజ్యలక్ష్మి,గడ్డం శ్రీనివాస్, కారం గణేష్, డోకుపర్తి ప్రవీణ్ కుమార్,మద్దెల నాగమణి, శనిగరపు జమున పాయం వీరనారాయణ, వజ్జా సుజాత, రాస మల్ల సురేందర్ పాల్గొన్నారు.

## ఆర్‌బిఎస్‌కె ఆధ్వర్యంలో విద్యార్థులకు కంటి చూపు పరీక్షలు, కళ్లద్దాల పంపిణీ

**మహబూబాబాద్ టౌన్ మార్చి 17,నవభూమి:** రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం (ఆర్‌బిఎస్‌కె) ఆధ్వర్యంలో జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు ఫిబ్రవరి 17 నుండి ఫిబ్రవరి 28 వరకు మహబూబాబాద్ గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్‌లో నిపుణులైన కంటి వైద్యులచే కంటి చూపు పరీక్షలు నిర్వహించారు. ఈ క్రమంలో సోమవారం మహబూబాబాద్ పట్టణంలోని ట్రైబల్ వెల్ఫేర్ గర్ల్స్ హైస్కూల్‌లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జి. మురళీధర్ చేతుల మీదుగా ఏడుగురు విద్యార్థులకు కళ్లద్దాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి డాక్టర్ జి. మురళీధర్ మాట్లాడుతూ, కంటి చూపు పరీక్షల్లో భాగంగా 633 మంది విద్యార్థులకు కంటి లోపాలు ఉన్నట్లు గుర్తించామని, వారందరికీ కళ్లద్దాలు పంపిణీ చేసే ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. మొదటి విడతలో 274 మంది విద్యార్థులకు కళ్లద్దాలు అందజేయడానికి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సిద్ధంగా ఉందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్‌బిఎస్‌కె ప్రోగ్రాం అధికారి డాక్టర్ లక్ష్మీనారాయణ, ఆశ్రమ పాఠశాల ప్రిన్సిపల్ నరసయ్య, నోడల్ అధికారి డాక్టర్ కుమార్, సబ్ యూనిట్ అధికారి రామకృష్ణ, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రమ్యలత, ఫార్మసిస్ట్ శ్రీలక్ష్మి, ఏఎన్ఎం లావణ్య పాల్గొన్నారు.





## దళిత అట్టడుగు వర్గాలు బాగుపడితే ఓర్వలేని లక్ష్మణ్ బాబు

◆ కాంగ్రెస్ పార్టీ మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి గాజర్ల రాజు

**మంగపేట, మార్చి 17(నవభూమి):** బిఆర్ఎస్ నాయకులు రాష్ట్రంలో జరిగిన పది సంవత్సరాల దొరల దోపిడీ పాలనకు ప్రస్తుతం రాష్ట్రంలో కొనసాగుతున్న ప్రజా సంక్షేమ పాలన మధ్య తేడా తెలుసుకొని మాట్లాడాలని కాంగ్రెస్ పార్టీ మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి గాజర్ల రాజు అన్నారు.సోమవారం గాజర్ల రాజు మాట్లాడుతూ బిఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబు సీతక్క పై చేసిన ఆరోపణలు కేవలం ములుగు జిల్లాలోని బడుగు బలహీన వర్గాలకు చెందిన ప్రజల కోసం జరుగుతున్న అభివృద్ధి పనులను చూసి ఓర్వలేకనే అని అన్నారు. సీతక్క పాలనలో జిల్లాలో జరుగుతున్న అభివృద్ధిని పొగడకపోయినా పర్వాలేదని వక్రీకరించి అవాకులు చవాకులు ప్రేలితే సహించేది లేదని హెచ్చరించారు.బిఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలు గుణపాఠం చెప్పి అధికారంలో నుంచి దించిన ఇంకా దొరల అహంకారం తగ్గలేదని మంద బుద్ధితో మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. పదేళ్ల పాలనలో ఏటూరునాగారం కేంద్రంగా ఇసుక దందాలు చేసి డబ్బుల మూటలు కట్టి కేసీఆర్ ఫామ్ హౌస్ కు తరలించిన లక్ష్మణ్ బాబుకు సీతక్కను విమర్శించే హక్కు లేదని ఆగ్రహం వ్యక్తం చేశాడు. రాజకీయరంగంలో ప్రవేశించిన నాటి నుండి ప్రజల మనిషిగా సీతక్క ఎల్లవేళలా బడుగు బలహీన వర్గాలకు ఎన్నో సేవలను చేసిందని ఆ సేవలను ప్రజలు గుర్తించుకుని ఆమెను గుండెల్లో నిలుపుకొని మూడు దఫాలు ఎమ్మెల్యేగా గెలిపించారన్న విషయం బిఆర్ఎస్ నాయకులు గుర్తెరుగాలని అన్నాడు. లక్ష్మణ్ బాబుకు అడ్డాగా ఉన్న ఏటూరు నాగారంలోనే కోట్ల రూపాయలతో రోడ్లు ఆర్టీసీ డిపో సెంట్రల్ లైటింగ్ రెవెన్యూ డివిజన్ కేంద్రం ఫైర్ స్టేషన్ వంటి వసతులను కల్పించి పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో చేయలేని అభివృద్ధిని చేసి చూపించిన దీరవనిత సీతక్క అని కొనియాడాడు. కాంగ్రెస్ పాలనలో



సీతక్క చేస్తున్న అభివృద్ధి దేశవ్యాప్తంగా సీతక్క కు లభిస్తున్న ఆదరణ మింగుడు పడని బి ఆర్ ఎస్ నాయకుడు దొర లక్ష్మణ్ బాబు అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నాడని మరో మారు ఇలాంటి కక్షపూరిత అర్ధరహిత విమర్శలు చేస్తే సహించబోమని గాజర్ల రాజు తీవ్రంగా హెచ్చరించాడు.

## ఉపాధ్యాయులు ప్రణాళికాబద్ధంగా బోధన చేయాలి

◆ ఎస్‌సిఇఆర్‌టి ఫ్యాకల్టీ డాక్టర్ అహ్మద్



**మహబూబాబాద్ టౌన్, మార్చి 17, నవభూమి:** ప్రిన్సిపల్ సెక్రెటరీ, డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ ఆదేశాల మేరకు, స్టేట్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ (ఎస్.సి.ఇ.ఆర్.టి) ఫ్యాకల్టీ సభ్యుడు డాక్టర్ ఎస్.ఎం.అహ్మద్ సోమవారం మహబూబాబాద్ జిల్లాలోని పలు పాఠశాలలను సందర్శించారు. పెద్ద వంగర, తొర్రూరు, నెల్లికుదురు, మహబూబాబాద్ మండలాల్లోని ఎం.పీ.పీ.ఎస్., జడ్.పి.హెచ్.ఎస్., కేజీబీవీ పెద్ద వంగర, అమ్మాపురం ప్రాథమిక, ఉన్నత పాఠశాలలు, ఈజీఎం నెల్లికుదురు, కస్తూర్బా గాంధీ పాఠశాల మహబూబాబాద్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థుల అభ్యసన స్థాయిలను అంచనా వేసి, ఉపాధ్యాయులతో సమీక్ష సమావేశం నిర్వహించి మార్గనిర్దేశం చేశారు.విద్యార్థులందరూ అభ్యసన ఫలితాలు (లర్నింగ్ అవుట్‌కమ్స్) సాధించేలా ప్రణాళికాబద్ధంగా బోధన చేయాలని డాక్టర్ అహ్మద్ ఉపాధ్యాయులను కోరారు. బోధన-అభ్యసన ప్రక్రియలో టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ (టిఎల్ఎమ్)ను సమర్థవంతంగా వినియోగించాలని, పాఠశాల లైబ్రరీలతో పాటు ఇటీవల ప్రారంభమైన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ల్యాబ్‌లను పూర్తిస్థాయిలో ఉపయోగించుకోవాలని సూచించారు. ప్రతి ఉపాధ్యాయుడు తనదైన ప్రత్యేక బోధనా శైలిని అవలంబించాలని, రోల్ మోడల్‌గా నిలిచేలా పనిచేయాలని ఆయన ఉద్బోధించారు.పదో తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ, ప్రతి పాఠ్యాంశంపై





పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ప్రశ్నాపత్రంలో ఉపయోగించే అకాడమిక్ స్టాండర్డ్స్‌పై స్పష్టత ఉండాలని సూచించారు. రాబోయే పదో తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించాలని విద్యార్థులను ప్రోత్సహించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి మహంకాళి బుచ్చయ్య, జిల్లా కోఆర్డినేటర్ శ్రీనివాస్, ఆజాద్ చంద్రశేఖర్, జిసిడిఓ విజయ కుమారి, ప్రాథమిక, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్శన జిల్లాలో విద్యా నాణ్యత, విద్యార్థుల పనితీరును మెరుగుపరిచేందుకు నిబద్ధతను ప్రతిబింబిస్తుంది.

## క్యాన్సర్ చికిత్సతో బాధపడుతున్న నిరుపేద కుటుంబానికి ఆర్థిక చేయూత

◆ మానవత్వం చాటుకున్న ప్రొపెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ ఆయిలి మారుతి

**భూపాలపల్లి,మార్చి 17 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కారల్ మార్క్స్ కాలనికి చెందిన నిరుపేద లారీ డ్రైవర్ వనారస్ రమేష్, క్యాన్సర్ నాలుగవ స్టేజ్ తో ప్రాణాప్రాయ స్థితిలో హన్మకొండ ఫాతిమా క్యాన్సర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు.వారిది నిరుపేద కుటుంబం కావడంతో వారి కుటుంబం దాతల సహకారం కోరగా విషయం తెలుసుకున్న ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి వెంటనే హాస్పిటల్ కు వెళ్లి వారి కుటుంబానికి మనోధైర్యం కల్పించి వారికి 5000/- వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసాడు. ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికీ అండగా నిలుస్తున్న ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతిని పలువురు అభినందించారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి

### బీఆర్ఎస్ నేత మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**పాలకుర్తి నవభూమి మార్చి 17** జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోనీ బీఆర్ఎస్ మండల యువజన నాయకులు, దయన్న ప్రియ శిష్యులు కమ్మగాని వెంకటేష్ గౌడ్ పావనిల నూతన జంటను మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో పసునూరి నవీన్ కుమార్-బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు,పుస్కూరి శ్రీనివాసరావు మాజీ జడ్పీటీసీ,కడుదుల కరుణాకర్ రెడ్డి-బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు,బానోత్ మహేందర్ నాయక్-జిల్లా యువజన నాయకులు,గాదేపాక శ్రీనివాస్,లకావత్ వెంకట్ నాయక్,మామిండ్ల శోభన్, లాకవత్ సురేష్ నాయక్, లాకవత్ నాగరాజు నాయక్, నాయకులు పాల్గొన్నారు.

## ఎల్లమ్మ గుడికి రూ 50 వేల ఆర్థిక సహాయం అందించిన పరుపాటి శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి మార్చి 17 (నవభూమి ):** రాయపర్తి మండలం మైలారం గ్రామంలో ఎల్లమ్మ గుడి స్థలానికి 50,000 రూపాయలు చందా ఇచ్చి ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి.రాయపర్తి మండలం మైలారం గ్రామంలో స్థానిక ఎస్సి కాలనీ లో %-%చిర్ర పంగ వాళ్లకు సంబదించిన ఎల్లమ్మ గుడి కి భూమి అవసరం నిమిత్తం, ఈ రోజ ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి గారిని మర్యాద పూర్వకంగా కలిసి అడుగగా తక్షణమే స్పందించి భూమి అవసరానిక ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50,000 రూపాయలు ఆర్థిక సహాయం చేసిన ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులుపరుపటి శ్రీనివాస్ రెడ్డి ఈ కార్యక్రమం లో రాయపర్తి మండల మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ప్రతినిధి లిలేతకుల రంగా రెడ్డి, రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్,గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎలామంచ శ్రీనివాస్ రెడ్డి మరియు పార్టీ ముఖ్య నాయకులు సంధి దేవేందర్ రెడ్డి, గబ్బేట యాకయ్య, గజావెల్లి ప్రసాద్, కోలా సంపత్, ఎల్లస్వామి,చిర్ర బిక్షపతి, చిర్ర ఎల్లయ్య, చిర్ర సోమన్న, చిర్ర యాకయ్య, యాకయ్య తదితరులు పాల్గొన్నారు

## రూ. 800 కోట్ల అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన

**జనగామ-నవభూమి:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదివారం జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్‌లో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా రూ. 800 కోట్ల అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపనలు చేస్తారు. అనంతరం జరిగే ప్రజాపాలన సభలో ఆయన పాల్గొని ప్రసంగిస్తారు. స్టేషన్ ఘనపూర్ శివారు శివునిపల్లిలో సభకు అధికారులు ఏర్పాట్లు చేశారు. కాగా స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో జిల్లా అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. 50 వేల మందితో శివునిపల్లి వద్ద ప్రజాపాలన బహిరంగ సభను ఏర్పాటు చేశారు. స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరితో పాటు కాంగ్రెస్ శ్రేణులు కూడా ఏర్పాట్లను పరిశీలిస్తున్నారు.

### ప్రధాన నిందితులను వెంటనే అరెస్టుచేసి శిక్షించాలి,లేనియెడల పెద్ద ఎత్తున

# ఆందోళన కార్యక్రమాలు చేపడతాం

- మండల గిరిజన సంఘం అధ్యక్షుడు దేవి సింగ్ నాయక్

**మహాముత్తారం మార్చి17 :** మహాముత్తారం మండలంలోని యామనపల్లి వైన్ షాపుల ముందు జిల్లా మరియు మండల గిరిజన సంఘం ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా గిరిజన సంఘం యూత్ అధ్యక్షుడు ఆలోత్ రూబీన్ నాయక్ మాట్లాడుతూ... మధ్యప్రదేశ్ నుండి మహాముత్తారం మండలానికి జీరో మద్యాన్ని తీసుకువచ్చి కల్తీ మధ్యాన్ని సరఫరా చేసిన ప్రధాన నిందితులు మారగోని బాపు (మహాముత్తారం), సంది సుధాకర్ రెడ్డి (నర్సింగాపూర్) గ్రామాలకు చెందిన వ్యక్తులను పోలీస్ మరియు ఎక్సైజ్ డిపార్ట్మెంట్ అధికారులు ఎందుకు అరెస్ట్ చేస్త లేరని మండిపడ్డారు. అదేవిధంగా మిగతా గ్రామాలకు చెందిన నిందితులు అనసూయ, శ్రీరామ్ ప్రేమ్ కుమార్, గాదె సారయ్యలను కూడా పట్టుకోవాలన్నారు. మండల గిరిజన సంఘం అధ్యక్షుడు దేవి సింగ్ నాయక్ మాట్లాడుతూ... మహాముత్తారం మండలంలోని ఆదివాసి గిరిజన అమాయకపు ప్రజలు కల్లు పెడితే ఎక్సైజ్ డిపార్ట్మెంట్ అధికారులు వారిని నానా హింసలకు గురి చేసి శిక్షిస్తారని మరి ఈ జీరో మద్యం దందా కొన్ని కోట్లకు సంబంధించిన విషయమైనప్పటికీ అధికారులు నిందితులను వారం రోజులైనా అరెస్ట్ చేయకపోవడం వెనుక అధికారులు డబ్బులు తీసుకున్నారనే అనుమానాలు వస్తున్నాయన్నారు. లేదా నాన్చుడు ధోరణి రహస్యం ఏమిటో మీడియా ముందు ప్రజలకు తెలియజేయాలన్నారు. మా గిరిజనులు తప్పు చేస్తే వెంటనే శిక్షిస్తారు మరి వారు పెద్ద ఎత్తున ప్రజల ప్రాణాలతో చెలగాటమాడినప్పుడు వారికి కూడా వెంటనే శిక్ష వేయాలి కదా అన్నారు. చట్టం దృష్టిలో అందరూ సమానులేనని తప్పు చేసిన వ్యక్తి ఎంత పెద్దవాడైనా శిక్ష పడాల్సిందేనన్నారు. సమాజాన్ని తప్పుతోవ పట్టించే దొంగ పనులు చేసిన ప్రధాన నిందితులను వెంటనే అరెస్టు చేసి శిక్షించాలని లేనియెడల వైన్ షాపుల ముందు రేపటి రోజున పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు.




### ఆత్మహత్య చేసుకున్న కౌలు రైతులకు ఎక్స్ గ్రేషియా మంజూరులో

# పలు అవకతవకలు

- న్యాయం చేయాలని జిల్లా అధికారులకు బాధితుల వేడుకోలు..
- పంపిణీలో అవకతవకలు.. అధికారుల మాయాజాలం..?
- లబ్ధిదారుల లిస్టులో మారిన పేర్లు..

**జయశంకర్‌భూపాలపల్లి,నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో అప్పుల బాధ తట్టుకోలేక ఆత్మహత్య చేసుకున్న 16 మంది కౌలు రైతులకు ప్రభుత్వం నుండి సుమారు రూ.6 లక్షల చొప్పున ఎక్స్ గ్రేషియా మంజూరు అయింది. కాగా అధికారుల మాయా జాలంతో అవకతవకలు జరిగాయని,లబ్ధిదారుల జాబితాలో కొందరి పేర్లు తారుమారు చేశారని బాధితులు ఆరోపిస్తున్నారు. ఈ మేరకు సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఐడిఓసి కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో తమకు న్యాయం చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు చేసుకున్నారు. వివరాల్లోకి వెళితే.. జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం రామన్నగూడెం కు చెందిన బానోతు రమాదేవి, కాటారం మండల కేంద్రానికి చెందిన రామిల్ల మల్లయ్య,మహాదేవపూర్ మండలం అంబటిపల్లి గ్రామానికి చెందిన పోలం కృష్ణస్వామి అనే కౌలు రైతులు అప్పుల బాధ భరించలేక సుమారు ఐదారు సంవత్సరాల క్రితం ఆత్మహత్య చేసు కున్నారు. వీరితోపాటు మరికొంతమంది ఆత్మహత్య చేసుకోగా,గత ప్రభుత్వ హయాంలో మృతుల కుటుంబ సభ్యులు ఎక్స్ గ్రేషియా కోసం దరఖాస్తు చేసుకున్నారు. కాగా ప్రస్తుత ప్రభుత్వం గత జనవరిలో 16 మంది ఆత్మహత్య చేసుకున్న రైతుల పేరా ఒక్కొక్కరికి సుమారు ఆరు లక్షల చొప్పున ఎక్స్ గ్రేషియా మంజూరు చేసింది. కాగా ప్రభుత్వం నుండి మంజూరైన 16 మంది జాబితా లో పై ముగ్గురు రైతుల పేర్లు ఉండగా,స్థానిక జిల్లా కలెక్టరేట్ ఆఫీస్ లో మాత్రం ఆ ముగ్గురు పేర్లకు బదులు వేరే రైతుల పేర్లు ఉండడంతో మృతుల కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన జాబితాలో తమ పేర్లు ఉండగా స్థానిక కలెక్టరేట్ లో మాత్రం లేవని,వాటి స్థానంలో మరో మూడు పేర్లు ఉన్నాయని బాధితులు ఆందోళనచెందుతున్నారు. అధికారుల మాయాజాలంతో జాబితాలో అవకతవకలు జరిగాయని,ఈ విషయంపై సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి విచారణ చేపట్టాలని బాధితులు కోరుతున్నారు. అధికారుల తప్పిదం వల్లే పేర్లు గల్లంతు అయ్యాయని కాటారం గ్రామాని కి చెందిన బాధితుడు రామిళ్ళ రాజబాపు ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా అధికారుల తప్పిదం వల్లే తన తండ్రి పేరు గల్లంతు అయింది. హైదరాబాద్ సెక్రటేరియట్ లో తాము ఆరా తీసి మంజూరైన కాపీని తీసుకురావడం జరిగింది. అందులో తమ తండ్రి పేరు ఉంది. కానీ ఇక్కడ అధికారులు ఏం మాయా జాలం చేశారో గాని ఇక్కడి జాబితాలోకి ముగ్గురు పేర్లు కొత్తగా వచ్చాయని,తన తండ్రి పేరు లేదని దీనిపై అధికారులు స్పందించి సమగ్ర విచారణ జరిపి,తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. తమ కుటుంబానికి న్యాయం చేయాలని అంబటిపల్లి గ్రామానికి చెందిన పోలం వెంకటమ్మ, బాధితురాలు అధికారులకు మొర పెట్టుకుంది. ప్రభుత్వం నుండి మంజూరైన ఎక్స్ గ్రేషియా అందించి తమ కుటుంబానికి న్యాయం చేయాలని, అప్పుల బాధ భరించలేక తన భర్త 2017 లో ఆత్మహత్య చేసుకోవడం జరిగిందని, కుటుంబంలో పెద్దదిక్కును కోల్పోవడంతో దిక్కుతోచని పరిస్థితుల్లో కొట్టు మిట్టాడు తున్నానని,అధికారులు స్పందించి ప్రభుత్వం నుండి వచ్చిన ఎక్స్ గ్రేషియాను అందించి తమ కుటుంబాన్ని ఆదుకోవాలని లేదంటే ఆత్మహత్య శరణ్యం అని తమ ఆవేదనను వ్యక్తం చేసింది.



